వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 350 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూలై 2025 | వెల : రూ 10/-

## పది పాసైన ప్రతి విద్యార్థీ
# ఇంటర్ పూర్తి చేయాలి

## 9-12 తరగతుల విధానంపై అధ్యయనం చేయండి



**- కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సాధించాలి**
**- యంగ్ ఇండియా గురుకులాలా ప్రగతిపై నివేదిక ఇవ్వండి**
**- విద్యాశాఖ సమీక్షలో అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**



హైదరాబాద్

రాష్ట్రంలో పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పదోతరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందనీ, ఇంటర్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గి పోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కా రానికి కృషి చేయాలని సూచించారు. విద్యాశాఖపై హైదరాబాద్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలక మైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గ దర్శకత్వం లభించాల్సిన అవసరముందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9 నుంచి 12వ తరగతి వరకు ఉంటుందనీ, అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు వివరించారు. ఇంటర్మీడియట్ వేరుగా, 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్య యనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పనిచేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవా లని సూచించారు.

ఇంట ర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభ లోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా గురుకుల విద్యాసంస్థల నమూ నాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. పాఠశాలల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలనీ, నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదికను సమర్పించాలని సీఎం అధికా రులను ఆదేశించారు. ప్రతి నియోజక వర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా గురుకుల పాఠశాలల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తైనందున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ ప్రక్రియపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వీర నారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి.బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ప్రత్యేక కార్యదర్శి హరిత, జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 350 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూలై 2025 | వెల : రూ 10/-



## రష్యాతో వాణిజ్యాన్ని సహించం

- అలా అయితే 500 శాతం సుంకాలు తప్పవు
- అమెరికా మరో మెలిక

వాషింగ్టన్,
రష్యా తో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తే భారత్, చైనా లపై 500 శాతం సుంకాలు విధిస్తామని అమెరికా హెచ్చరించింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతుతో యూఎస్ సెనేట్‌లో దీనిపై బిల్లు తెస్తామని తెలిపింది. రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహం ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు వ్యాఖ్యానించారు. భారత్‌తో త్వరలోనే వాణిజ్య ఒప్పందం కుదరనుందని అమెరికా అధ్యక్షుడు -మిగతా 3 లో






## కార్పొరేట్ స్థాయిలో సర్కారు వైద్యం

### హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి

- తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం
- కార్పొరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు
- బంజరాహిల్స్‌లో ఎఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం
- నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన సీఎం రేవంత్

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ
రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ -మిగతా 3 లో



## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

### ప్రమాదంలో 40 మంది మృతి..33మందికి గాయాలు


### అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం

- క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే
- ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం
- కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన

సంగారెడ్డి,
పాశమైలారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరపున



కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు -మిగతా 3 లో



## చేనేత కార్మికుల రుణమాఫీకి 33 కోట్లు

- 5691 మంది చేనేత కార్మికులకు లబ్ధి
- పరిపాలన అనుమతులు జారీచేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్,
ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ కోసం రూ. 33 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. దీంతో 5,691 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ఇంతకుముందు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 2017 ఏప్రిల్ 1వ తేది నుండి 2024 మార్చి 31 వరకు అన్ని బ్యాంకులు మరియు జిల్లా -మిగతా 3 లో



## ఫార్మాసిటీ భూములపై గద్దల్లా వాలిన కాంగ్రెస్ నేతలు..

- ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి
- అడ్డంగా దోచుకుంటున్న నేతలు
- రైతులను మోసం చేస్తున్నా పట్టించుకోరా: కేటీఆర్


హైదరాబాద్,ప్రజా స్వేచ్ఛ
హైదరాబాద్ ఫార్మాసిటీ భూములను కాంగ్రెస్ పార్టీ నేతల దోపిడి చేస్తున్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలవగానే ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేసి, భూములను రైతన్నలకు తిరిగి ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి, తమ కాంగ్రెస్ లీడర్లతో కలిసి ఫార్మాసిటీ -మిగతా 3 లో



## దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

- తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునరవ్యవస్థీకరణ
- పరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
- రెవెన్యూ,సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ
ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అధారిటీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, -మిగతా 3 లో



## మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

- జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల జాతర

ములుగు,ప్రజా స్వేచ్ఛ
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర తేదీలు ఖరారయ్యాయి. మేడారం మహా జాతర 2026 తేదీలను కోయ పూజారులు ప్రకటించారు. 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరుగనుంది.మేడారంలో 2026లో నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మ మహాజాతర తేదీలను పూజారులు ఖరారు చేశారు. జాతర తేదీలను పూజారుల సంఘం అధ్యక్షుడు -మిగతా 3 లో

## షేక్ హసీనాకు ఆర్నెళ్ల జైలుశిక్ష

- ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఈ శిక్ష ఖరారు
- జస్టిస్ మహమ్మద్ గోలమ్ మోర్తుజా మొజుందార్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పు

ఢాకా
కోర్టు ధిక్కరణ కేసులో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కు ఆర్నెళ్ల జైలు శిక్ష విధించారు. న్యాయ ప్రక్రియపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన కేసులో ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఈ శిక్షను ఖరారు చేసింది. జస్టిస్ మహమ్మద్ గోలమ్ మోర్తుజా మొజుందార్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పు ఇచ్చింది. హసీనా ఫోన్ -మిగతా 3 లో



## తెలంగాణలో విస్తారంగా వర్షాలు

- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

హైదరాబాద్,ప్రజా స్వేచ్ఛ
తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రెండురోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం సైతం పడనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో



మంగళవారం ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. విత్తనాలు వేసి వర్షం కోసం వేయి -మిగతా 3 లో

# మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ రిలీఫ్.

ఆ వస్తువులపై పన్ను తగ్గించే యోచనలో కేంద్రం..?



న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ
ఈ ఏడాది ఆరంభంలో ఆదాయపన్నులో రాయితీలతో వేతన జీవులకు కొంత ఊరట కల్పించిన కేంద్ర ప్రభుత్వం తాజాగా మరో శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. నిత్యావసర వస్తువులపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారాన్ని తగ్గించాలని యోచిస్తున్నట్లు తెలిసింది. మధ్యతరగతి, తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలు ఎక్కువగా వినియోగించే వస్తువులపై ప్రస్తుతం 12 శాతంగా ఉన్న జీఎస్టీ శ్లాబును పూర్తిగా తొలగించడం లేదా ఈ శ్లాబులోని పలు వస్తువులను 5 శాతం శ్లాబులోకి మార్చడం వంటి ప్రతిపాదనలను కేంద్రం పరిశీలిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి.టూత్‌పేస్ట్, టూత్ పౌడర్, గొడుగులు, కుట్టు మిషన్లు, ప్రెజర్ కుక్కర్లు, వంట పాత్రలు, గీజర్‌లు, తక్కువ సామర్థ్యం కలిగిన వాషింగ్ మెషీన్లు, ఎలక్ట్రిక్ ఐరన్ బాక్స్‌లు, సైకిళ్లు, రూ.1,000 కంటే ఎక్కువ ధర ఉన్న రెడీమేడ్ దుస్తులు, రూ.500 నుంచి రూ.1,000 మధ్య గల చెప్పులు, స్టేషనరీ వస్తువులు, వ్యాక్సిన్‌లు, సిరామిక్ టైల్స్, వ్యవసాయ ఉపకరణాలు వంటివి జీఎస్టీ తగ్గింపు జాబితాలో ఉన్నట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఈ నిర్ణయం అమలైతే ప్రతిపాదిత జాబితాలోని వస్తువులు తక్కువ ధరకే అందుబాటులోకి రానున్నాయి. ఈ కారణంగా పేద, మధ్య తరగతి కుటుంబాలపై కొంత భారం తగ్గనుంది. ఈ మార్పుల వల్ల ప్రభుత్వ ఖజానాపై సుమారు రూ. 40,000 కోట్ల నుంచి రూ. 50,000 కోట్ల భారం పడొచ్చని అంచనా. అయినప్పటికీ, ధరలు తగ్గితే వినియోగం పెరిగి, దీర్ఘకాలంలో పన్ను వసూళ్లు పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. జీఎస్టీ రేట్లను హేతుబద్ధీకరిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఇటీవలే పరోక్షంగా సంకేతాలిచ్చిన విషయం తెలిసిందే. రాబోయే 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ నెల చివర్లో జీఎస్టీ సమావేశం జరగొచ్చని సదరు వర్గాలు సూచిస్తున్నాయి.

# ట్రంప్ బహిష్కరణ హెచ్చరికలతో వెనక్కి తగ్గిన మస్క్.

-ఏమీ చేయదల్చుకోలేదు అంటూ పోస్ట్




న్యూయార్క్-ప్రజా స్వేచ్ఛ
అమెరికాలో 'బిగ్ బ్యూటిఫుల్ బిల్' దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు, దేశంలోనే అత్యంత సంపన్నుడు ఎలాన్ మస్క్ కు మధ్య చిచ్చును మరింత రాజేస్తున్నది. ఈ బిల్లుపై ఇద్దరూ ఒకరిపై ఒకరు సవాళ్లు విసురుకున్నారు. ట్రంప్ ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న పన్నుల కోత, ప్రభుత్వ వ్యయానికి సంబంధించిన 'బిగ్ బ్యూటిఫుల్' బిల్లు ఆమోదం పొందితే ఆ మరుసటి రోజే దేశంలో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవిస్తుందని టెస్లా కంపెనీ అధినేత, బిలియనీర్ ఎలాన్ మస్క్ ప్రకటించారు. దీనిపై స్పందించిన ట్రంప్ తాము ఇస్తున్న సబ్సిడీలకు కోత విధిస్తే మస్క్ తన దుకాణం మూసుకొని తిరిగి దక్షిణాఫ్రికాకు వెళ్లిపోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో మస్క్‌ను బహిష్కరిస్తారా..? అన్న ప్రశ్నకు ట్రంప్ బదులిస్తూ.. ఆ అంశాన్ని పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ట్రంప్ హెచ్చరికలకు తోక ముడిచిన మస్క్ కాస్త వెనక్కి తగ్గారు. దీన్ని మరింతగా పెంచడానికి చాలా ఉత్సాహంగా ఉందని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతానికి ఏమీ చేయదల్చుకోలేదని పేర్కొన్నారు. 'దీన్ని మరింతగా పెంచడానికి చాలా ఉత్సాహంగా ఉంది. చాలా చాలా ఉత్సాహంగా ఉంది. కానీ, ప్రస్తుతానికి నేను ఏమీ చేయదల్చుకోలేదు' అంటూ మస్క్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

## వారంతా సిగ్గుతో తలదించుకోవాలి..

బిగ్ బ్యూటిఫుల్ బిల్లును మస్క్ మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నారు. ఈ బిల్లు మూలంగానే ట్రంప్‌కు, టెస్లా అధినేతకు మధ్య విభేదాలు మొదలయ్యాయి. ఈ బిల్లుపై తాజాగా సెనేట్‌లో ఓటింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఆయన సెనేట్ సభ్యులకు వ్యతిరేకంగా తన ఎక్స్ ఖాతాలో వరుసగా పోస్ట్‌లు పెట్టారు. ఈ బిల్లుతో అమెరికన్ల రుణ భారం పెరుగుతుందని, దీనికి ప్రజామోదం లేదని తెలిపారు. ఇది అత్యంత మూర?పు బిల్లు అని వ్యాఖ్యానించారు. 'ఈ పిచ్చి బిల్లు ఆమోదం పొందిన మరుసటి రోజే అమెరికన్ పార్టీ ఆవిర్భవిస్తుంది. డెమోక్రాట్-రిపబ్లికన్ పార్టీల ఏకఛత్రాధిపత్యానికి వ్యతిరేకంగా ప్రజల గొంతును వినిపించే ఓ కొత్త ప్రత్యామ్నాయం అవసరం' అంటూ ట్వీట్ చేశారు. ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ వ్యయాన్ని తగ్గిస్తామని ప్రచారం చేసిన రిపబ్లికన్లు ఇప్పుడు ఈ బిల్లుకు మద్దతునిస్తున్నారని వారంతా సిగ్గుతో తలదించుకోవాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ బిల్లు వల్ల దేశ రుణభారం మరింత పెరుగుతుందని మస్క్ ఆందోళన చెందుతున్నారు.

# ఐ లవ్ యూ' చెప్పడం లైంగిక వేధింపు కాదు..

-బాంబే హైకోర్టు సంచలన తీర్పు



బాంబే -ప్రజా స్వేచ్ఛ
పదేళ్ల నాటి లైంగిక వేధింపుల కేసులో బాంబే హైకోర్టు సంచలన తీర్పు చెప్పింది. 'ఐ లవ్ యూ' అని చెప్పడం లైంగికంగా వేధింపులకు గురిచేసినట్లు కాదని కోర్టు పేర్కొంది. 11వ తరగతి చదువుతున్న 17 ఏళ్ల బాలికకు 2015 అక్టోబర్‌లో ఓ యువకుడు 'ఐ లవ్ యూ' చెప్పాడు. దాంతో తమ కూతురిని ప్రేమ పేరుతో లైంగికంగా వేధించాడని ఆ బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ కేసు విచారణ జరిపిన నాగ్‌పూర్ సెషన్స్ కోర్టు 2017 ఆగస్టులో నిందితుడికి మూడేళ్ల జైలుశిక్ష, రూ.5000 జరిమానా విధించింది. దాంతో నిందితుడు సెషన్స్ కోర్టు తీర్పును బాంబే హైకోర్టులో సవాల్ చేశాడు. అతని పిటిషన్‌పై విచారించిన హైకోర్టు యువకుడు నోటితో ఐ లవ్ యూ చెప్పినంత మాత్రాన అది లైంగిక వేధింపు కాదని వ్యాఖ్యానించింది. నిందితుడు బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆధారాలు లేవని పేర్కొంది. బాలికను అసభ్యంగా తాకడం, ఆమెతో అసభ్యంగా మాట్లాడటం, అసభ్యకరమైన సైగలు చేయడం లాంటివి చేసి ఉంటే.. వాటిని లైంగికవాంఛతో చేసిన చర్యలుగా భావించి లైంగిక వేధింపులుగా పరిగణించవచ్చుని, కేవలం ఐ లవ్ యూ చెప్పడాన్ని లైంగిక వేధింపుగా పరిగణించలేమని హైకోర్టు స్పష్టం చేసింది. నాగ్‌పూర్ సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేసి, నిందితుడికి బెయిల్ ఇచ్చింది.

# బీజేపీ పాలిత ఒడిశాలో దారుణం..

మేకల కాపరిపై లైంగిక దాడి



ఒడిశా -ప్రజా స్వేచ్ఛ
బీజేపీ పాలిత ఒడిశాలో దారుణం జరిగింది. మేకలు మేపుతున్న మహిళపై ఇద్దరు వ్యక్తులు సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. దీంతో ఆ రాష్ట్రంలో మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతున్నది. జూలై 1న బర్గఢ్ జిల్లా బైరి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన మహిళ, భలుమారా అడవి ప్రాంతంలో మేకలు మేపుతున్నది. ఒంటరిగా ఉండటాన్ని గమనించిన ఆ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదుతో నిందితులైన భజమాన్ భోయ్, సునంద పిహూను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలావుండగా ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పందించింది. ఈ కేసును సుమోటోగా స్వీకరించింది. లైంగిక దాడితో పాటు బాధిత మహిళను బలవంతంగా గడ్డి తినిపించి, మురుగు నీరు తాగించారని. బలవంతంగా తలలు గుండు గీయించారని, ఈ ఆరోపణలు నిరూపితమైతే, అవి మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించడమే అవుతుందని కమిషన్ పేర్కొంది. ఈమేరకు ఆ రాష్ట్ర సీఎస్‌కు, డీజీపీకి నోటీసులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించిన అన్ని వివరాలు తమకు అందజేయాలని ఈ నోటీసుల్లో పేర్కొంది.

# దౌత్యపరంగా భారత్‌కు ఎదురుదెబ్బ !


-భద్రతా మండలి అధ్యక్ష పదవిని పాక్ చేపట్టడంపై కాంగ్రెస్ విమర్శ



న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ
ఐక్యరాజ్య సమితిలో కీలక పదవి చేపట్టకుండా పాకిస్తాన్‌ను నివారించడంలో ప్రధాని మోడీ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ బుధవారం విమర్శించింది. ''భారత్‌కు ఇది ప్రధానమైన దౌత్యపరమైన ఎదురు దెబ్బ'' అని వ్యాఖ్యానించింది. జులై మాసానికి ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి అధ్యక్ష బాధ్యతలను చేపడుతున్నట్లు పాకిస్తాన్ మంగళవారం వెల్లడించింది. ఐక్యరాజ్య సమితి తీవ్రవాద వ్యతిరేక కమిటీ ఉపాధ్యక్షురాలిగా కూడా పాక్ చేయనుంది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సూర్జివాలా ఇక్కడ విలేకర్లతో మాట్లాడుతూ, తీవ్రవాద దేశమైన పాక్ ఇప్పుడు అంతర్జాతీయ సెక్యూరిటీ బ్రోకర్‌గా మారిందని విమర్శించారు. 'దెయ్యం ఇప్పుడు కుర్చిలో కూర్చుంది.' అని ఆయన వ్యాఖ్యానించారు. తీవ్రవాద దేశంగా రుజువైన, ఉగ్రవాదులకు ఆశ్రయమిస్తున్న, వారిని పెంచి పోషిస్తున్న, భారత్‌కు తీవ్రవాదాన్ని ఎగుమతి చేస్తున్న పాకిస్తాన్ ఇప్పుడు అంతర్జాతీయ నాయకత్వ పదవులకు ఎగబాకింది. ఒకపక్క ఆ దేశం పాల్పడుతున్న ఉగ్రవాదాన్ని భారత్ అనుభవిస్తుండగానే ఇది చోటు చేసుకుందని సూర్జివాలా విమర్శించారు. పహల్గాం దాడి జరిగిన కొద్ది వారాలకే ఇలా జరగడం పట్ల మోడీ ప్రభుత్వం మౌనంగా, నిష్క్రియాపరత్వంగా వుండడాన్ని ప్రశ్నించారు.

# అమెరికాలోని హిందూ ఆలయంపై కాల్పులు..

తీవ్రంగా ఖండించిన భారత్




ఉటా-ప్రజా స్వేచ్ఛ
అగ్రరాజ్యం అమెరికాలోని ప్రముఖ హిందూ దేవాలయం ఇస్కాన్‌పై కాల్పుల ఘటన తీవ్ర కలకలం రేపింది. ఉటా రాష్ట్రంలోని స్పానిష్ ఫోర్క్ లో ఉన్న శ్రీశ్రీ రాధా కృష్ణ ఇస్కాన్ ఆలయాన్ని లక్ష్యంగా చేసుకుని దుండగులు కాల్పులకు తెగబడ్డారు. భక్తులు ఆలయంలో ఉన్న సమయంలో దాదాపు 20 నుంచి 30 రౌండ్ల కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఆలయ గోడలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.క ఈ దాడిని భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను కోరింది. ఈ మేరకు శాన్ ఫ్రాన్సిస్కో లోని భారత కాన్సులేట్ జనరల్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. 'ఉటాలోని స్పానిష్ ఫోర్క్‌లో గల ఇస్కాన్ శ్రీశ్రీరాధా కృష్ణ ఆలయంలో జరిగిన కాల్పుల ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాము. ఆలయ అధికారులకు, భక్తులకు మా పూర్తి మద్దతు ఉంటుంది. ఈ ఘటనపై సత్వర చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను కోరుతున్నాము. దాడికి పాల్పడిన నేరస్థులను గుర్తించి శిక్షించాలి' అని కాన్సులేట్ తన ట్వీట్‌లో పేర్కొంది. ఇక ఈ కాల్పుల ఘటనలో ఆలయ స్వాగత తోరణాలు, గోడలు, కిటికీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గోడల్లోకి బుల్లెట్లు దూసుకెళ్లినట్లు ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇది కేవలం సాధారణ దాడి కాదని, హిందూ సమాజంపై విద్వేషంతోనే ఈ దారుణానికి పాల్పడినట్లు ఇస్కాన్ ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# గాజాలో 60 రోజుల కాల్పుల విమరణ..

-షరతులకు ఇజ్రాయిల్ అంగీకరించిందన్న ట్రంప్



న్యూయార్క్-ప్రజా స్వేచ్ఛ
గాజాలో 60 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించేందుకు ఇజ్రాయిల్ ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆ కాల్పుల విరమణకు చెందిన షరతులను అంగీకరించేందుకు ఇజ్రాయిల్ సిద్ధంగా ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. అయితే ఆ షరతులను హమాస్ అంగీకరిస్తుందో లేదో క్లారిటీ లేదు. ఈ డీల్‌కు ఇంకా హమాస్ తన ఆమోదాన్ని తెలుపలేదని అధికారులు వెల్లడించారు.ట్రుత్ సోషల్‌లో దీనిపై ట్రంప్ ఓ ప్రకటన చేశారు. గాజా అంశంలో తమ ప్రతినిధులు ఇజ్రాయిల్‌తో సుదీర్ఘ చర్చలు చేపట్టారని ఆయన పేర్కొన్నారు. గాజాలో 60 రోజుల కాల్పుల విరమణకు ఇజ్రాయిల్ అంగీకరించిందని, ఆ సమయంలో అన్ని పార్టీలతో కలిసి యుద్ధాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తామన్నారు. శాంతి ఒప్పందం కోసం ఖతార్, ఈజిప్ట్ తీవ్ర ప్రయత్నించాయని, వాళ్లే దీనికి సంబంధించిన తుది ప్రతిపాదన చేస్తారన్నారు. మిడిల్‌ఈస్ట్ మంచి కోసం హమాస్ ఆ ఒప్పందాన్ని అంగీకరిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. హమాస్‌తో పాటు ఇజ్రాయిల్‌కు 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందానికి చెందిన డాక్యుమెంట్‌ను మంగళవారం ఖతార్ అధికారులు సమర్పించినట్లు తెలుస్తోంది. డోనాల్డ్ ట్రంప్ ప్రత్యేక దౌత్యవేత్త స్టీవ్ విట్‌కాఫ్ నేతృత్వంలో ఇజ్రాయిల్, హమాస్ మధ్య చర్చల ప్రక్రియ సాగింది. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయిల్ మంత్రి రాన్ డెర్మర్.. వాషింగ్టన్ చేరుకుని అమెరికా అధికారులతో చర్చించారు. ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య కూడా కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో ఖతార్ కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది.

# కార్పొరేట్ స్థాయిలో సర్కారు వైద్యం

(మొదటి తరువాయి)

చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.


# దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

(మొదటి తరువాయి)

భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్‌లటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ 'వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు. నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్ద సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి

## మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

(మొదటి తరువాయి)



సిద్దబోయిన జగ్గారావు ప్రకటించారు. బుధవారం మేడారంలోని ఎండోన్‌మెంట్ కార్యాలయంలో పూజారులు, పుర ప్రజలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు మాట్లాడారు. 2026 జనవరి 28వ తేదీ నుంచి మేడారం జాతర ప్రారంభం అవుతుందని తెలిపారు. 28న బుధవారం సాయంత్రం కన్నెపల్లి నుండి సారలమ్మ, పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజు, కొండాయి నుండి గోవిందరాజులను గద్దెలపైకి తీసుకొస్తారని, జనవరి 29వ సాయంత్రం చిలుకలగుట్ట నుండి సమ్మక్క తల్లిని గద్దె మీదకు తీసుకొస్తారని తెలిపారు. అదేవిధంగా జనవరి 30వ తేదీన వన దేవతలకు మొక్కులు చెల్లింపులు, జనవరి 31వ తేదీన తల్లుల వన ప్రవేశం ఉంటుందని ప్రకటించారు. అనివార్య కారణాల రీత్యా 2024 జాతర తేదీలను 9 నెలల ముందుగానే ప్రకటించారు. నాలుగు రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది. ఆపై 30న వన దేవతలకు భక్తులు తమ తమ మొక్కులను చెల్లించే కార్యక్రమం ఉంటుంది. 31న సాయంత్రం 6 గంటల సమయంలో సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు దేవుళ్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని కోయ పూజారులు వెల్లడించారు. ఈ జాతరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూజారులు కోరుతున్నారు. కాగా.. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం జాతర జరుగుతుంది. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ జాతరను నిర్వహిస్తుంటారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి చెందింది.

## షేక్ హసీనాకు ఆర్నెళ్ల జైలుశిక్ష

(మొదటి తరువాయి)

సంభాషణ లీకైన ఘటన తీవ్ర దుమారాన్ని లేపింది. సోషల్ మీడియాలో ఆ ఫోన్ సంభాషణ లీక్ కావడంతో.. ప్రధాన మీడియా సంస్థలు కూడా ఆ కథనాన్ని ప్రచురించాయి.గోబిందగంజ్ జిల్లా చైర్మెన్ షాకిల్ అకండ బుల్‌బుల్‌తో ఫోన్‌లో మాట్లాడిన హసీనా .. తనపై 227 కేసులు ఉన్నాయని, అంటే 227 మందిని చంపే లైసెన్స్ తన దగ్గర ఉన్నట్లు చెప్పింది. ఆ వ్యాఖ్యలను వివాదాస్పదంగా తీసుకున్న ట్రిబ్యునల్.. కోర్టు ధిక్కరణ కేసుగా భావించింది. ఇదే సంభాషణలో పాల్గొన్న బుల్‌బుల్‌కు రెండు నెలల జైలుశిక్ష పడింది. నిందితులు అరెస్టు అయిన తర్వాత లేదా లొంగిపోయిన నాటి నుంచి తీర్పు అమలులోకి వస్తుంది.

## తెలంగాణలో విస్తారంగా వర్షాలు

(మొదటి తరువాయి)



కళ్లతో ఎదురుచూస్తున్న రైతులకు ఇది శుభవార్త అనే చెప్పాలి. ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈరోజు వర్షాలు కురవనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30–40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీయనున్నాయి. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడనుంది. రాష్ట్రంలో ఉరుములతో కూడిన వర్షం పడనున్న నేపథ్యంలో జనాలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గార్లలో 85.3 మిమీ వర్షం కురిసింది. భద్రాద్రి జిల్లా బుర్గంపహాడ్‌లో 72.3 మిమీ, ఖమ్మం జిల్లా సింగరేణి ప్రాంతంలో 62 మిమీ వర్షం పడింది. జీహెచ్‌ఎంసీ పరిధిలోని సెంట్రల్ / సౌత్ సిటీలో మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. షేక్‌పేట 43.8 మిమీ, బంజారాహిల్స్ 43 మిమీ, ఖైరతాబాద్ 40 మిమీ, గన్‌ఫౌండ్రీ 37 మిమీ, మలక్‌పేట 37 మిమీ వర్షం కురిసింది.

## రష్యాతో వాణిజ్యాన్ని సహించం

(మొదటి తరువాయి)

డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. చాలా తక్కువ సుంకాలతోనే ఈ డీల్ ఉండనున్నట్లు తెలిపారు. 'త్వరలోనే భారత్‌తో ఒప్పందం కుదుర్చుకోనున్నాం. అది ఒక కొత్త డీల్ అవుతుంది. ప్రస్తుతం భారత్ ఇంకా దాన్ని అంగీకరించలేదు. వాళ్లు డీల్‌కు ఒప్పుకుంటే తక్కువ సుంకాలు విధించేలా ఒప్పందం కుదురుతుంది' అని అధ్యక్షుడు పేర్కొన్నారు. జులై 9 కల్లా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరుదేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలోనే దీనిపై చర్చలు కూడా జరుపుతున్నాయి. 'రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ.. ఉక్రెయిన్‌కు సాయం చేయని దేశాల ఉత్పత్తులపై 500 శాతం సుంకం విధిస్తాం. ఆ దేశం నుంచి చమురును భారత్, చైనాలు 70శాతం కొనుగోలు చేస్తున్నాయి' అని లిండ్సే పేర్కొన్నారు. ఆగస్టులో బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ బిల్లుపై ట్రంప్ కూడా ఓకే చెప్పారని వెల్లడించారు. రష్యాను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసే యూఎస్ ప్రయత్నాల్లో ఇది ఒకటిగా తెలుస్తోంది. ఈ బిల్లు అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇది మన ఔషధాలు, వస్త్రాలు వంటి ఎగుమతులపై ప్రభావం పడుతుంది. ఇక, ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే దేశాల కోసం లిండ్సే మరో ఒప్పందాన్ని ప్రతిపాదించనున్నట్లు తెలుస్తోంది.

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

(మొదటి తరువాయి)

పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నారు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివేస్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపారు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు. ప్రమాదంపై స్టాక్ ఎక్ఛేంజ్ కు సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇక సిగాచి కంపెనీపై 4 సెక్షన్ల కింద కేసు నమోదైంది. కంపెనీ ఉద్యోగి యశ్వంత్ ఇచ్చిన కంప్లైంట్ తో కేసు నమోదయ్యింది. కంపెనీలో వాడుతున్న పాత మిషనరీ కారణంగా పేలుడు సంభవించినట్లు ఎఫ్ఐఆర్ లో పోలీసులు పేర్కొన్నారు.

## చేనేత కార్మికుల రుణమాఫీకి 33 కోట్లు

(మొదటి తరువాయి)

సహకార కేంద్ర బ్యాంకుల్లో చేనేత వస్త్రాల ఉత్పత్తి, వృత్తి సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకొన్న రూ. లక్ష వరకు రుణాల (అసలు, వడ్డీ కలిపి)కే మాఫీ వర్తిస్తుందని మంత్రి తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాల వారిగా లబ్దిదారుల వెరిఫికేషన్ పక్రియ కొనసాగు తుందని, వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే కార్మికుల ఖాతాలలో రుణమాఫిని జమ చేయడం జరుగుతుందని అన్నారు. రుణ మాఫీ జరిగిన అనంతరం చేనేత కార్మికులు కోరుకుంటే బ్యాంకర్లు మళ్లీ ఆ మేరకు రుణాన్ని బ్యాంకులు మంజూరు చేస్తాయని మంత్రిగారు పేర్కొన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల సంక్షేమం కోసం దాదాపు 920 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. చేనేత కార్మికులకు ఎల్లప్పుడు పనికల్పించాలనే ఉద్ధేశ్యంతో అన్ని ప్రభుత్వ శాఖలు ÷ఉఅక్ష నుండే వస్త్రాలు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు, అందుకు అనుగుణంగా ఇప్పటికే 579 కోట్ల విలువైన వస్త్రాలకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఆర&ధర్లు వచ్చాయని అన్నారు. ఇందిరా మహిళాశక్తి చీరల పథకం ద్వారా సిరిసిల్లలోని 16 వేల మరమగ్గాలకు నిరంతరం పని కల్పించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. 193 కోట్లు చేనేత అభయహస్తం పథకాన్ని అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం కార్మికులకు చెల్లించకుండా వదిలేసిన 290 కోట్లను నేతన్నకు చేయూత పథకం కింద కార్మికుల ఖాతాలలో జమ చేశామన్నారు. మా ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా మరోసారి తెలియజేశారు.

## ఫార్మాసిటీ భూములపై గద్దల్లా వాలిన కాంగ్రెస్ నేతలు..

(మొదటి తరువాయి)

భూములను కొట్టేస్తున్నారు. ఫార్మాసిటీ భూములపై కాంగ్రెస్ నేతలు గద్దల మాదిరి వాలి దోచుకుంటున్నారు. ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతన్నలకు నష్టపరిహారంగా కేటాయించిన ఇండ్ల స్థలాలను కాంగ్రెస్ నేతలు తమ పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. రైతన్నలకు దక్కాల్సిన ఇండ్ల స్థలాలను అతి తక్కువ రేట్లకు బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. రైతన్నలకు నష్టపరిహారం గా దక్కాల్సిన దానిని కాంగ్రెస్ నేతలు ఎందుకు దోచుకుంటున్నారని నిలదీసారు. రాష్ట్ర అభివృద్ధి కోసం భూములు ఇచ్చిన రైతన్నలను కూడా వదలకుండా, దోపిడి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరు సిగ్గుచేటు అని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మరిచిపోయి, ఇప్పుడు రైతులకు ఇవ్వాల్సిన భూములను కాంగ్రెస్ నేతలు స్వాధీనం చేసుకుంటున్నారన్న ఆరోపణలు చేశారు. కేటీఆర్ ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్‌లో, 'రంగారెడ్డి జిల్లాలో ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం ఇప్పటి వరకు హక్కుగా రావాల్సిన ఇంటి స్థలాలను ఇవ్వలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్టు, మీర్‌ఖాన్‌పేట లేఅవుట్‌లో పొజిషన్ ఇవ్వడమైతే ఫలించలేదని గుర్తు చేశారు.రాష్ట్ర అభివృద్ధికి తమ భూములు ఇచ్చిన రైతన్నలను వదలకుండా, నష్టపరిహారంగా ఇచ్చే భూముల్ని కూడా దోచుకుంటున్న తీరు సిగ్గుచేటు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మండిపడ్డారు.

## సంపాదకీయం

# ‘రుణ’పాశం

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 77 ఏండ్ల తర్వాత కూడా భద్రమైన జీవితం గడపడం కన్నా కూడా సామాన్యుడికి అప్పు తీర్చడమే జీవిత లక్ష్యంగా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కొరత, ప్రభుత్వ ఆర్థిక విధానాల వైఫల్యంతో వెంటాడే ద్రవ్యోల్బణం సామాన్యుడిని ఆర్థిక దిగ్బంధనం చేస్తోంది. 2023 మార్చిలో ఒక్కో భారతీయుడిపై సగటు అప్పు రూ. 3.9లక్షలుగా ఉండగా, 2025 మార్చి నాటికి అది 4.8 లక్షల రూపాయలకు చేరింది. అంటే రెండేండ్లలోనే దాదాపుగా 23 శాతం పెరుగుదల! ఇది ఆర్థికంగా సామాన్యులు ఎలా చితికిపోతున్నారనడానికి నిలువెత్తు నిదర్శనం. గహ నిర్మాణం కోసం తీసుకుంటున్న అప్పులు గతేడాది జీడీపీలో 23.1 శాతంగా ఉండగా, ఈ ఏడాదికి 23.9 శాతానికి చేరాయి. మరోవైపు నికర పొదుపు కరోనాకు ముందు 19 శాతం ఉండగా, 2024 నాటికి అది 13.1శాతానికి పడిపోయింది. ఆదాయాన్ని మించుతున్న ఖర్చుల కోసం అప్పుల మీద ఆధారపడాల్సి రావడం అన్నది దేశ వ్యాప్తంగా ఒక ధోరణిగా మారుతోంది. ఆహారం, విద్య, వైద్యం, నివాసం వంటి ప్రాథమిక అవసరాలను తీర్చుకోవడం కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రిటైల్‌లోన్లలో 91శాతం వరకు వ్యక్తిగత రుణాలే కావడం గమనార్హం. వీటిలో 55 శాతం వినియోగ ఖర్చులే! అంటే, ఏ నెలకానెల బతకడానికి కూడా బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీల మీద ఆధారపడాల్సిన స్థితి ఏర్పడుతోంది. సామాన్యుడి అప్పులు పెరిగిపోవడానికి ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదనుకుంటే పొరపాటే. నిజానికి ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు ప్రతి దశలోనూ సామాన్యుల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి. ఉదాహరణకు 2016లో నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకున్న పెద్ద నోట్ల రద్దు నిర్ణయం సామాన్యుల జీవితాలను అతలాకుతలం చేసింది. పెద్దసంఖ్యలో చిన్న వ్యాపారాలు దెబ్బతినడం, అసంఘటిత రంగం తీవ్రంగా ప్రభావితం కావడం, ఉద్యోగాలు పోయి, మరోమార్గం లేక అప్పుల మీద ఆధార పడాల్సిరావడం వంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారమే 2022-23 నాటికి ఉత్పత్తి రంగంలో ఉన్న చిన్నాచితక పరిశ్రమల సంఖ్య (అసంఘటిత రంగం) 9.3శాతానికి తగ్గింది. ఈ పరిశ్రమల్లోని 15 శాతం కార్మికులు ఉపాధి కోల్పో యారు. కరోనా ముందునాటి గణాంకాల ప్రకారం ప్రతిఏడాది దేశంలో ఈ తరహా పరిశ్రమలు సంవత్సరానికి 20లక్షల దాకా కొత్తగా ఏర్పాటయ్యేవి. ఆ మేరకు ఉపాధి అవకాశాలను దేశం కోల్పోయింది. మోడీ ప్రభుత్వం అట్ట హాసంగా చెప్పిన నల్లధనం బయటపడింది లేదు. కానీ, ఈ ప్రక్రియ కాకులను కొట్టి గద్దలకు వేసిన విధంగా మారింది! ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ విధానం కూడా లక్షలాది వ్యాపారాలను, వాటి మీద ఆధారపడిన ప్రజలను తీవ్రంగా దెబ్బతీసింది. అదే సమయంలో అప్పులతో ఆర్థిక చక్రాన్ని నడిపించే వ్యూహానికి ప్రభుత్వం తెరతీసింది. ఫలితంగా ఊరూరా మైక్రోఫైనాన్స్ కంపెనీలు, మొబైల్ ఫోన్‌లో లోన్‌యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. ‘ఫైనాన్షియల్ ఇంక్లూజన్’ పేరిట జరిగిన ఈ ప్రక్రియలో సామాన్యులే సమిధలుగా మారారు. 2023 నాటికి ఈ రంగంలో రుణ గ్రహీతల సంఖ్య ఆరు కోట్లకు చేరింది. మొత్తం రుణభారంలో వీటి వాటా 15 నుండి 20శాతం ఉంటుందని అంచనా. రుణాలు వసూలు చేయడానికి ఈ తరహా సంస్థలు అమలు చేస్తున్న విధానాలు తరచూ వివాదాస్పదమౌతుండటం, అప్పులు చేసిన వారు ఆత్మహత్యలే శరణ్యం అనే పరిస్థితికి తీసుకు వస్తుండటం కళ్లముందు జరుగుతున్నదే. అప్పులు తీర్చలేక సామాన్యుడు ఒకవైపు ఆత్మహత్యల బారిన పడుతుంటే, మరోవైపు కార్పొరేట్లకు భారీ మొత్తంలో రాయితీలు లభిస్తున్నాయి. 2014-24 మధ్య కాలంలో కార్పొరేట్లకిచ్చిన రుణాల్లో 16.61 లక్షల కోట్ల రూపాయలను బ్యాంకులు రద్దు చేశాయి. 2024వ సంవత్సరంలో 11.39 లక్షల కోట్ల రూపాయల పారు బకా యిల్లో 69 శాతాన్ని బ్యాంకులు రద్దు చేశాయి. కార్పొరేట్లకు లక్షల కోట్లు కట్టబెడుతున్న ప్రభుత్వానికి సామాన్యులు ఏమాత్రం పట్టడం లేదు. ఇప్పటికైనా ఉపాధి అవకాశాలు మెరుగుపరచడంతో పాటు, అప్పులను రద్దు చేసి పేదలను రుణవిముక్తులను చేయాలి. కార్పొరేట్లపై సంపద పన్ను విధించి పేదల అభివృద్ధికి ఖర్చు చేయాలి. అప్పుడే సామాన్యుడికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు.

# ఆకస్మిక మరణాలకు.. కొవిడ్ టీకాలకు సంబంధం లేదు..

### స్పష్టం చేసిన ఐసీఎంఆర్-ఎయిమ్స్ స్టడీ..!





**న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ**

ఆకస్మిక మరణాలకు కరోనా టీకాలకు సంబంధం లేదని ఓ అధ్యయనంలో తేలింది. భారత వైద్య పరిశోధనా మండలి (ICMR), ఎయిమ్స్ సంయుక్తంగా అధ్యయనం నిర్వహించాయి. కరోనా మహమ్మారి తర్వాత 40 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారిలో హార్ట్ ఎటాక్స్ పెరిగినట్లు నివేదికలు పేర్కొన్నాయి. వీటికి వ్యాక్సిన్ కారణం కాదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇటీవల కర్ణాటకలోని హాసన్ జిల్లాలో పలువురు యువకులు హార్ట్ ఎటాక్‌తో మరణించారు. దీనిపై సీఎం సిద్ధరామయ్య స్పందిస్తూ.. కొవిడ్ టీకాను వేగంగా పంపిణీ చేయడం వల్లే అది జరుగుతుండొచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. చెస్ట్‌లో నొప్పి, ఊపిరాడకపోవడం వంటి లక్షణాలుంటే నిర్లక్ష్యం చేయకుండా దగ్గరలోని ఆసుపత్రిలో వెంటనే పరీక్షలు చేయించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ ఆరోపణలను ఖండించింది. ఐసీఎంఆర్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (NCDC) సంస్థలు జరిపిన సమగ్ర అధ్యయనంలో టీకా కారణంగా మరణాలు సంభవించలేదని తేలింది. ఈ అధ్యయనం 2023 మే నుంచి ఆగస్ట్ వరకు 19 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 47 ప్రాంతీయ ఆసుపత్రుల సహాయంతో 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగినవారిపై అధ్యయనం జరిపారు. ఇందులో 2021 అక్టోబర్ నుంచి 2023 మార్చి మధ్య అకస్మాత్తుగా సంభవించిన మరణాలను విశ్లేషించారు. ఈ అధ్యయనంలో హార్ట్ ఎటాక్ కేసుల పెరుగుదలకు జన్యుపరమైన మార్పులు ప్రధాన కారణంగా గుర్తించారు. ప్రస్తుతం ఎయిమ్స్, ఐసీఎంఆర్ నిధులతో పూర్తిస్థాయిలో అధ్యయనం చేపట్టింది. నివేదిక పూర్తి అయిన తర్వాత AIIMS కూడా ICMR నిధులతో మరో పూర్తిస్థాయి అధ్యయనాన్ని చేపట్టింది. ఆకస్మిక మరణాలకు కరోనా టీకా కాకుండా జీవనశైలి, మునుపటి ఆరోగ్య సమస్యలు, కోవిడ్ ఇన్ఫెక్షన్ తర్వాత ఏర్పడిన సమస్యలు, జెనెటిక్ కారణాలు వంటి అనేక అంశాలు కారణమని వివరించారు. కరోనా టీకా మానవాళిని మహమ్మారి నుంచి రక్షించిందని, అనవసరమైన ఆరోపణలు ప్రజల్లో భయాన్ని, టీకాపై నమ్మకాన్ని దెబ్బతీయవచ్చని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ హెచ్చరించింది. హాసన్ జిల్లాలో గత నెలలో 20 మందికిపైగా అకస్మాత్తుగా మరణించినట్లు కర్ణాటక ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# భారీ వర్షాలకు హిమాచల్ అతలాకుతలం..



**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**

హిమాచల్‌ప్రదేశ్ లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించాయి. ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి. రాష్ట్రంలోని ప్రధాన నదులకు వరద ప్రవాహం పెరిగింది. పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. అనేక రోడ్లు ధ్వంసమయ్యాయి. ఈ వర్షాకాల సీజన్‌లో ఇప్పటి వరకూ 51 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ జూన్ 20 నుంచి జులై 2 వ తేదీ వరకూ రాష్ట్రంలో వర్షాల కారణంగా జరిగిన నష్టంపై ఓ నివేదిక విడుదల చేసింది. ఆ నివేదికలో రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలను వెల్లడించింది. ‘ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, పిడుగులు పడటం వంటి వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో 51 మంది మరణించారు. దాదాపు 22 మంది గల్లంతయ్యారు. మండి జిల్లాలో అత్యధికంగా 10 మంది మరణించారు. వర్షాలకు సంబంధించిన ఘటనల్లో 103 మంది గాయపడ్డారు’ అని సదరు నివేదికలో వెల్లడించింది. భారీ వర్షాలకు హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో బియాస్ నది ఉప్పొంగి ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తోంది. చండీగఢ్-మనాలీ హైవేలోని మండి-మనాలీ మార్గంలో అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొండచరియలు విరిగిపడిన కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి. వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా పలు జిల్లాల్లో అధికారులు పాఠశాలలను మూసివేశారు. మండి, సిర్మౌర్ జిల్లాల్లోని దాదాపు 250కిపైగా రహదారులను అధికారులు మూసివేశారు. అంతేకాదు 614 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 130 నీటి సరఫరా పథకాలు ప్రభావితమయ్యాయి. ఇక భారీ వర్షాల నేపథ్యంలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి భారత

# ఆ సంప్రదాయం కొనసాగుతుంది.

### చైనా పాత్రను కొట్టిపారేసిన దలైలామా



**న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ**

బౌద్ధ మత గురువు దలైలామా కీలక ప్రకటన చేశారు. దలైలామా సంప్రదాయం తన తర్వాత కూడా కొనసాగనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. తనతో దలైలామా వ్యవస్థ ఆగిపోదన్నారు. ప్రస్తుతం ఉన్న 14వ దలైలామా అసలు పేరు టెంజిన్ గ్యాస్టో. టిబెట్ ఆయన స్వంత దేశం. తన తదనంతరం కాబోయే దలైలామా ఎంపికలో డ్రాగన్ దేశం చైనా పాత్ర ఏమాత్రం ఉండబోదని ఆయన అన్నారు. భవిష్యత్తు పట్టాభిషేకాన్ని దలైలామాకు చెందిన గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టు చూసుకుంటుందన్ని ఆయన తెలిపారు. దలైలామా వ్యవస్థ అంశంలో జోక్యం చేసుకునే అధికారం ఎవరికీ లేదని ఆయన ఆఫీసు ఓ ప్రకటనలో పేర్కొన్నది. హిమాచల్ ప్రదేశ్‌లోని మెక్‌లియోడ్‌గంజ్‌లో జరిగిన బౌద్ధ మతస్థుల మూడు రోజుల కాన్ఫరెన్స్‌లో ఈ ప్రకటన చేశారు. ఈ సమావేశానికి ఎంతో మంది బౌద్ధ మత ప్రముఖులు, విద్యావేత్తలు హాజరయ్యరయ్యారు. దలైలామా వ్యవస్థ కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు టెంజిన్ తెలిపారు. ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన బౌద్ధ సంఘాలు చేసిన విజ్ఞాపన మేరకు దలైలామా ఈ నిర్ణయం తీసుకున్నారు. గత 14 ఏళ్ల నుంచి దీనిపై ఎటువంటి బహిరంగ చర్చ జరగలేదన్నారు. 2011, సెప్టెంబర్ నుంచి దలైలామాకు ఇదే రకమైన మెసేజ్‌లు వస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత దలైలామాకు 90 ఏళ్లు నిండిన నేపథ్యంలో.. అధికార మార్పు అంశంపై బౌద్ధ వర్గాల్లో చర్చజరుగుతోంది. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం జూలై ఆరో తేదీన దలైలామాకు 90 ఏళ్లు పూర్తి కానున్నాయి. టిబెట్ క్యాలెండర్ ప్రకారం మాత్రం ఆయనకు జూన్ 30వ తేదీనే 90 ఏళ్లు నిండాయి. తనకు 90 ఏళ్లు నిండిన తర్వాత టిబెట్‌లోని బౌద్ధ సంప్రదాయానికి చెందిన లామాలను సంప్రదిస్తానని, టిబెట్ బుద్ధిజంతో లింకున్న ప్రతి ఒక్కరితో దలైలామా వ్యవస్థ గురించి చర్చించనున్నట్లు ఆయన చెప్పారు. భవిష్యత్తు దలైలామాకు చెందిన నియామక ప్రక్రియ గురించి 2011, సెప్టెంబర్ 24వ తేదీన జారీ చేసిన స్టేట్మెంట్‌లో ఆ విధానం క్లియర్‌గా ఉందన్నారు. కొత్త దలైలామా నియమాక అధికారాలు.. గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టులో ఉన్న సభ్యుల వద్ద ఆ బాధ్యత ఉన్నట్లు తెలిపారు. దలైలామా వారసత్వంలో ఉన్న ధర్మ రక్షకులను కలుసుకుని దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రాచీన సంప్రదాయానికి తగినట్లు శోధించి .. భవిష్యత్తు దలైలామా ప్రకటన చేయాలన్నారు. కాబోయే దలైలామాను ఎంపిక చేసే అధికారం కేవలం గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టుకు మాత్రమే ఉందని, మరెవరికీ దీంట్లో జోక్యం చేసుకునే వీలులేదన్నారు. దలైలామా సంప్రదాయ కొనసాగింపు అంశంలో.. చైనా నుంచి ఎవర్నీ ఎంపిక చేయరాదు అన్న నిబంధన కూడా ఉన్నది. 2011, సెప్టెంబర్ 24 నాటి ప్రకటనలో ఈ విషయం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రక్రియ నుంచి చైనాను దూరం పెట్టాలని అమెరికా, భారత్ భావిస్తున్నాయి. కానీ 1949 నుంచి చైనా ఆక్రమణలో టిబెట్ ఉన్న విషయం తెలిసిందే.

## జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేద్దాం

### చింతల యాదయ్య సిపిఎం సీనియర్ నాయకులు



ప్రజా స్వేచ్ఛ - ఘట్కేసర్ ప్రతినిధి
మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఘట్కేసర్ ఎంఈఓ కు జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది ,ఈ సందర్భంగా సిఐటియు నాయకులు చింతల యాదయ్య ఎన్ సబిత మాట్లాడుతూ దశాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు,పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది ఈ కోడ్ అమలు జరుగుతే కార్మిక సంఘాల ఏర్పాటు కార్మిక హక్కులు అరించబడతాయి జీతాల పెంపుదలకు కార్మిక హక్కుల భేరసారాల శక్తి బలహీన పడుతుంది ఉద్యోగ భద్రత ఉపాధికి గ్యారెంటీ లేకుండా పోతుంది మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని మధ్యాహ్న భోజనాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి ప్రభుత్వ రంగ సంస్థల అమ్మడం ప్రైవేట్ పరం చేయడం ఆపాలి కేంద్ర ప్రభుత్వం స్కీములకు బడ్జెట్ తగ్గించొద్దు స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి కనీస వేతనం అమలు చేయాలి గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలి అవసరమైన గ్యాస్ సబ్సిడీకి ఇవ్వాలి గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి కాటన్ బట్టల యూనిఫామ్ సామాజిక భద్రత కల్పించాలి ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ ఘట్కేసర్ మండల్ కమిటీ నాయకులు బి.పుష్ప,శ్రీనివాస్,కడమంచి యాదగిరి కొయ్యడ చంద్రమోహన్,జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## త్రిశక్తి అమ్మవారు ఆలయంలో చతుర్థి వార్షికోత్సవాలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు





మెట్ పల్లి ప్రజా స్వేచ్ఛ
మెట్ పల్లి పట్టణంలోని త్రిశక్తి దేవాలయం చతుర్థి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు ఆలయ కమిటీ అధ్యక్షులు ధ్యావనపెల్లి రాజారాం ఆధ్వర్యంలో వేద పండితులు విధుమౌళి శర్మ వేదమంత్రాలతో ఉదయము పుణ్యవచనము కళాషాభిషేకము పూర్ణాహుతి కుంబాభిషేకం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరయ్యారు. వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రసాద వితరణ అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం, బెతు భాస్కర్, గుజ్జేటి శ్రీనివాస్, ఉడుత శ్రీనివాస్, వడ్డేపల్లి చిన్నయ్య, సముద్రాల భానుమూర్తి, ఆడెపు రమణ, తోట ప్రసాద్, అన్నం నాగరాజు, దేవనపల్లి గణేష్ , వడ్డేపల్లి శివ, లక్ష్మణ్, సురేష్ , దుర్గ ప్రసాద్, యామ రఘు, దేవనపల్లి కార్తీక్, సాయి, గురుడు హనుమాండ్లు, గుంటుక ప్రవీణ్, వాసం నరేష్ భక్తులు ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## పాశమైలారం బాధితులను పరామర్శించిన ఎఐసిసి తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్

ప్రజా స్వేచ్ఛ - మెదక్ జిల్లా ప్రతినిధి



పాశమైలారం సిగాచీ పరిశ్రమలో జరిగిన పెనువిషాద సంఘటనా స్థలాన్ని ఈరోజు ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్, చైర్మన్ ఎంఏ ఫహీం, పటాన్ చెరువు ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, అధికారులతో కలిసి పరిశీలించి బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు. అలాగే పటాన్ చెరువు ధ్రువ, మదీనాగూడ ప్రణామ్ ఆసుపత్రిలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని తెలియజేశారు.

## నేడు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు కలిసి మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు



చేర్యాల--ప్రజా స్వేచ్ఛ
ఎన్నో సంవత్సరాలనుండి ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నా రోజు రానే వచ్చింది.. ఈ గురువారం అనగా జులై 3వ తేదిన మధ్యాహ్నం 2 గంటలకు చేర్యాల మండలంలోని కళ్యాణి గార్డెన్లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు,గౌరవ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు ఇద్దరు కలిసి మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చేయడం జరుగబోతుంది. కావున జనగామ నియోజకవర్గ చేర్యాల, మద్దూరు, దూల్మిట్ట, కొమురవెల్లి ప్రాంత ప్రజలు అలాగే మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, పిఏసిఎస్ చైర్మన్, డైరెక్టర్లు, దేవస్థానం డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,మహిళా కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా ఇంచర్జులు, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు, నాయకులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయగలరు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అందరు పాల్గొని పట్టా పత్రాలు తీసుకోగలరు.

చేర్యాల మండల పార్టీ అధ్యక్షులు కొమ్మురవి
చేర్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
దాసరి శ్రీకాంత్ చేర్యాల మండల సోషల్ మీడియా అధ్యక్షులు అందె నాని బాబు

## గ్రామ దేవతల ఆలయ నిర్మాణానికి స్లాబ్ దాతగా ముందుకొచ్చిన సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి టీం రేవంతన్న రాష్ట్ర నాయకులు





ప్రజా స్వేచ్ఛ - ఘట్కేసర్ ప్రతినిధి
మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని రాజీవ్ గృహకల్పలో గ్రామ దేవతలు శ్రీ రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ దుర్గమ్మ ల నూతన ఆలయ నిర్మాణం పనులు దాతల సహకారంతో వేగవంతం చేసిన ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు నూతన దేవాలయం నిర్మిస్తున్న సందర్భంలో ఆలయ నిర్మాణ కమిటీ ఆహ్వానం మేరకు బుధవారం రోజు ఉదయం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీం రేవంత్ రెడ్డి రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి విచ్చేసి నిర్మాణం చేపడుతున్న అమ్మవార్ల ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ దుర్గమ్మ అమ్మవార్ల ఆలయ నిర్మాణానికి తనవంతుగా స్లాబుకు అయ్యే ఖర్చు మొత్తం దాదాపు 3 లక్షల 24 వేల రూపాయలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేస్తానని అమ్మవార్ల కర్ణాకటక్షాలు చల్లని చూపు దీవెనలు ఎల్లవేళలా అందరిపై ఉండాలని ఆయన అన్నారు. నూతన ఆలయాల నిర్మాణ కమిటీ అధ్యక్షులు బోదాసు సురేష్ ఆధ్వర్యంలో సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు శ్రీ ఎల్లమ్మ పోచమ్మ ఆలయాల వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దేవేందర్ ముదిరాజ్ ఉల్లెంగుల బలరాములు గోకారం ఆంజనేయులు గౌడ్ రమేష్ గౌడ్ పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ నాగరాజు గౌడ్ ఆలయ నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షులు శివకుమార్ నాయక్ పరమేష్ గౌడ్ ఆలయ నిర్మాణ కమిటీ ప్రచార కార్యదర్శి చిన్నపాక సంజయ్ కుమార్ ఆదర్శ యూత్ మాజీ అధ్యక్షులు వరికుప్పల బాబురావు ఆదర్శ యూత్ అధ్యక్షులు శివ చౌదరి ఆరవ వార్డు అధ్యక్షులు హేండిగా మధు పదవ వార్డు అధ్యక్షులు యాది ముదిరాజ్ అజయ్ యాదవ్ అనిల్ శ్రీను యాదవ్ వినయ్ ప్రసాద్ కిరణ్ సురేష్ నరేష్ లతోపాటు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఆర్జీకెలోని అన్ని యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జూలై 9 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజా స్వేచ్ఛ - గ్రేటర్ హైదరాబాద్ ప్రతినిధి



సిఐటియు హైదరాబాద్ సౌత్ జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ వెల్ఫేర్ హైదరాబాద్ సౌత్ జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిటీ ఆధ్వర్యంలో సైదాబాద్ ఆటో కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ రిలీజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రాన్స్పోర్ట్ రంగం జిల్లా కార్యదర్శి ఎల్ కోటయ్య కన్వీనర్ సహకారకుడు పి దేవయ్య. ఆడెపు కృష్ణ హాజరై మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించడం కోసం ఏ ప్రభుత్వం కూడా ముందుకు రావట్లేదు. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వము ఇటు రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా ఆటో డ్రైవర్లను దోపిడీ చేసే పద్ధతులను అనుసరిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా కార్మికులకు వెల్ఫేర్ బోర్డు తీసుకురావాలని దాంతోపాటు 2019 మోటార్ వెహికల్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని దాంతోపాటు కార్మికులకు రోడ్ సేఫ్టీ బిల్లు . ఫోటో చాలన్ .పెనాల్టీలను తొలగించాలని కమిటీ డిమాండ్ చేసింది. ముఖ్యంగా జులై 9 వ తారీఖు న జరగబోయే ఆల్ ఇండియా ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో తలపెట్టినటువంటి తొమ్మిదో తారీఖు బందులో ఆటో డ్రైవర్లందరు కూడా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ ఆటో కమిటీ నాయకులు ఆడెపు కృష్ణ. ఆవుల. హరి శంకర్. మద్దిమడుగు. వెంకటేష్. విజయ్ కుమార్ .మల్లేష్ . మహేష్. తిరుమలేష్. స్వరాజ్. జక్కటి రాము. మహేష్ . జయశంకర్.వీరస్వామి. కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి

-ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు





ప్రజా స్వేచ్ఛ -,మెదక్ జిల్లా

మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే తన లక్ష్యమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపరిచేందుకు 30 కోట్ల రూపాయల తో మెదక్ చర్చి, అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేశామన్నారు. ఈ రోజు మెదక్ మున్సిపాలిటీ పరిధిలో 3 కోట్ల 65 లక్షలు రూపాయలతో సుభాష్ నగర్ కాలనీలో కోటి 40 లక్షల రూపాయల తో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు శంకుస్థాపన చేశామని, 2 కోట్ల 13 లక్షల వ్యయంతో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చర్చిలో మేన్ గేట్ నుండి చర్చి వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు వివరించారు. 8 లక్షల రూపాయల వ్యయంతో వెంకట్రావు నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు గుర్తుచేశారు. వచ్చే నాలుగేళ్లలో మెదక్ నియోజకవర్గ రూపురేఖలు మారుస్తామన్నారు. ఇది వరకు కాలనీలలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలతో అభివృద్ధి దిశగా ముందుకు పోతున్నామన్నారు. అనంతరం మున్సిపాలిటీలో శానిటేషన్ వర్కర్లకు శానిటేషన్ పరికరాలు, రైన్ కోట్స్, మాస్కులు, పంపిణీ చేశారు. అనంతరం మెప్మా ఫుడ్ ఫెస్టివల్ సందర్శించిన ఎమ్మెల్యే మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులకు 03 కోట్ల 53 లక్షలు రుణాలకు చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ కౌన్సిలర్స్, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి ధర్మారం పాఠశాలలో హెల్త్ క్యాంప్



ప్రజా స్వేచ్ఛ మెదక్ జిల్లా ప్రతినిధి (రాము)

రామాయంపేట మండలంలోని ప్రగతి ధర్మారం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజుల నుండి ఛాయస్ ఫౌండేషన్ లిటిల్ స్టార్స్ అండ్ షీ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెగా మెడికల్ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్లు మౌనిక, అరుణ్ హర్ష, రవీంద్ర, సాత్విక, హరిబాబు, శివకుమార్, వైష్ణవి, యశ్వంత్ లు పాల్గొని విద్యార్థులకు చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించడం చాలా గొప్ప విషయమని, దీని ద్వారా ముందస్తుగానే పిల్లల్లో ఉన్నటువంటి లోపాలను గుర్తించి సరియైన చికిత్సను తీసుకోవచ్చని పిల్లలందరికీ మంచి అవకాశమని అన్నారు. క్యాంపు ఏర్పాటు చేసి విద్యార్థులకు చికిత్సలు నిర్వహించినందుకుగాను చాయిస్ ఫౌండేషన్ లిటిల్ స్టార్ అనూష హాస్పిటల్ డాక్టర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ పోచమ్మ, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిరుపేదల కల నెరవేర్చడానికే ఇందిరమ్మ ఇండ్లు





## కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజా స్వేచ్ఛ -మెదక్ జిల్లా ప్రతినిధి

నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను నెరవేర్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం హవేలీ ఘన్పూర్ మండలం లోని రాజపేట్ మరియు కొత్తపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులను మరియు గ్రామ పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడికి పథకాలు పారదర్శకంగా అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు. లబ్ధిదారులు పక్కా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణంలో పారదర్శకత, నాణ్యత కచ్చితంగా పాటించాలన్నారు. ప్రభుత్వ నిధులు నిజంగా అర్హులైన వారికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి లబ్ధిదారుడూ తమ హక్కుగా మంజూరైన ఇల్లు నిర్మించుకునే వరకు అధికారులు పర్యవేక్షణ చేస్తారని చెప్పారు. గ్రామాలకు పరిశుభ్రంగా ఉంచాలని మురుగు నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలని, ప్రజలు పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సారించాలని, ప్రజలు వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, దోమల నిర్మూలనకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తద్వారా డెంగ్యూ మలేరియా విష జ్వరాలు సోకకుండా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు

# గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోరాటం చేయాలి: బండి రమేష్



కూకట్‌పల్లి, ప్రజా స్వేచ్ఛ

ఎన్నిక ఏదైనా గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోరాటం చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ఈ నెల 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ సమావేశం విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులను సమాయత్తం చేయనున్నారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఆధ్వర్యంలో నిజామాబాద్ లో మంగళవారం పార్టీ నాయకులు ఉపాధ్యక్షులు కార్యదర్శులు కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఇన్చార్జిగా నియమితులైన టిపిసిసి ఉపాధ్యక్షులు రమేష్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం హైదరాబాదులో జరగనున్న జైబాపు జై భీమ్ జైసంవిధాన్ కార్యక్రమానికి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరుకానున్నారన్నారు. ఈ సమావేశానికి జిల్లాకు చెందిన కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్

- ప్రభుత్వాస్పత్రుల్లో మరో 7 వేల పడకలు
- ఎస్‌హెచ్‌జీ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డులు
- ఏఐజీ ఆస్పత్రి ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ

హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్‌ను మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఆయన ఏఐజీ ఆస్పత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నట్టు తెలిపారు. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్ గా ఉంటుందని చెప్పారు. హెల్త్ టూరిజంలో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారునిగా నియమించినట్టు తెలియజేశారు. హెల్త్ టూరిజంగా మార్చే ప్రభుత్వ ప్రయత్నంలో భాగస్వామి కావాలని డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నదని గుర్తుచేశారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టేందుకు సరైన విధానంతో ముందుకెళ్తున్నట్టు సీఎం తెలిపారు. నిర్మాణంలో ఉన్న వివిధ ప్రభుత్వాస్పత్రులు ప్రారంభమైతే మరో 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ప్రత్యేకంగా హెల్త్ ప్రొఫైల్ కార్డులను అందజేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని వివరించారు. గతంలో ఫ్యామిలీ డాక్టర్ల వ్యవస్థ ఉండేదనీ, ప్రస్తుతం స్పెషలిస్టు డాక్టర్ల రోజులు వచ్చాయని తెలిపారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నా మని చెప్పడానికే మిస్ వరల్డ్ పోటీదారులకు ఏఐజీ ఆస్పత్రి సందర్శన వంటి కార్యక్రమాలు చేపట్టినట్టు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కార్పొరేట్ ఆస్పత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అందిస్తామని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11,500 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం అందించే కార్యక్రమాలకు ప్రయివేటు వైద్యులూ సహకరించాలని కోరారు. ఏడాదిలో ఒక నెల రోజులపాటు సామాజిక బాధ్యతగా ప్రభు త్వాస్పత్రుల్లో సేవలందించాలన్నారు. పశ్చిమా సియా దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నట్టు తెలిపారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# తాళ్ళరేవు డిప్యూటీ ఎంపీఓగా సిహెచ్ఎం ప్రకాష్




కాకినాడ జిల్లా ప్రజా స్వేచ్ఛ

కాకినాడ జిల్లా తాళ్ళరేవు డిప్యూటీ ఎంపీవోగా సిహెచ్ఎం ప్రకాష్ ను పాలరేవు పంచాయతీ కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుంచం అందజేశారు. ఈ సందర్భంగా కోరంగి పంచాయతీ కార్యదర్శి రమణ మాట్లాడుతూ కొత్తగా వచ్చిన ఎంపీడీవో సి హెచ్ ఎం ప్రకాష్ తాళరేవు డిప్యూటీ ఎంపీడీవో గా రావడం మాకు చాలా సంతోషకరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు. విజెవిరమణ,ఎస్ వి రమణ ఎన్ శంకర్ నారాయణ,ఎం ప్రసాద్, పి శ్రీనివాస్, గ్రేడ్-5 కార్యదర్శులు, మండల కంప్యూటర్ ఆపరేటర్స్, పంచాయతీ జెఏబిసిలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజినెస్

## రద్దీ సమయాల్లో రేట్లు పెంచుకోవచ్చు..

### క్యాబ్ సర్వీస్ సంస్థలకు కేంద్రం గుడ్ న్యూస్




ఉబర్, ఓలా వంటి ఆన్‌లైన్ క్యాబ్ సర్వీసుల సంస్థలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రద్దీ సమయాల్లో రేట్లు పెంచుకునేందుకు అనుమతించింది. మోటారు వాహన అగ్రిగేటర్ గైడ్‌లైన్స్‌ను రోడ్డు, రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ మంగళవారం విడుదల చేసింది. ఈ కొత్త మార్గదర్శకాల ప్రకారం.. క్యాబ్ అగ్రిగేటర్లు రద్దీ సమయాల్లో బేస్ ఛార్జీ కంటే రెండు రెట్ల వరకు ధరను పెంచుకోవచ్చు. గతంలో ఇది 1.5 రెట్లుగా ఉండేది. ఇప్పుడు దాన్ని రెండు రెట్లకు పెంచారు. అలాగే విపరీతమైన రద్దీ ఉంటే సర్ ఛార్జ్‌ను 200 శాతం పెంచుకునే వీలు కల్పించింది. అయితే, మూడు కిలోమీటర్లలోపు ప్రయాణించే వారికి అదనపు ఛార్జీలు వసూలు చేయకూడదని షరతు పెటింది. అంతేకాదు డ్రైవర్ కారణం లేకుండా రైడ్‌ను రద్దు చేస్తే రూ.100కు మించకుండా లేదా పది శాతం జరిమానా (ఏది తక్కువైతే అది) విధించవచ్చు. రైడ్ వాహనాలకు స్టేట్ కంట్రోల్ సెంటర్లకు అనుసంధానించిన లొకేషన్ ట్రాకింగ్ పరికరాలు తప్పనిసరిగా ఉండాలి.

## కొత్త రూల్స్.. 84 లక్షల కారు.. కేవలం 2.5 లక్షలే!

### లబోదిబోమంటున్న లగ్జరీ కారు ఓనర్లు



లగ్జరీ కారుకు భారీ ధర ఉంటుంది. చాలా మందికి కారు కొనాలనే కల ఉంటుంది. ఏదో సాధారణ కారు కొనే వాళ్లకు కూడా కొన్ని లగ్జరీ కారు కొనాలనే కోరిక ఉంటుంది. కానీ దాని ధర చూసి వెనకడుగు వేస్తుంటారు. అయితే.. రూ.84 లక్షల కారు కేవలం రూ.2.50 లక్షలకే వస్తుందంటే ఎగిరిగత్తేస్తారు కదా. పైగా ఇదేదో ఎక్స్ఛేంజ్ ఆఫర్ కూడా కాదు. జస్ట్ రూ.2 లక్షల 50 వేలు ఉంటే చాలు లగ్జరీ బెంచ్ కారు కొనుకోవచ్చు. అయితే అది కొత్త కారు కాదు పాత కారు. ఇలాంటి కార్లు కొనాలని అనుకునేవాళ్లు ఈ ధర చూసి సంతోషపడుతున్నా.. అమ్మే వాళ్లు మాత్రం లబోదిబోమంటున్నారు. మరి అంత బలవంతంగా ఎందుకు అమ్ముకోవాలి అని అనుకోవచ్చు. ఎందుకంటే ఒక రూల్ అలా అమ్ముకోవాల్సిన పరిస్థితి తెచ్చింది. ఢిల్లీ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రూల్‌తో లక్షలు పోసి కొన్ని తమ లగ్జరీ కార్లను బలవంతంగా అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఢిల్లీ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రూల్ ప్రకారం.. 10 ఏళ్లు దాటిన డీజిల్, 15 ఏళ్లు దాటిన పెట్రోల్ వాహనాలపై నిషేధం ఉంది. ఇలా కాలం చెల్లిన వాహనాలకు ఢిల్లీలో పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ పోయరు. సో.. వేరే దారి లేక అలాంటి వాహనాలను ఇతర రాష్ట్రాల వారికి అమ్మాల్సిన పరిస్థితి ఉంది. వాయు కాలుష్యం కారణంగా ఈ రూల్స్ తీసుకొచ్చారు. అయితే కొంతమంది తమ వాహనాలను పెద్దగా వాడక, తక్కువ కిలో మీటర్లు తిప్పి, ఇంకా మంచి కండీషన్‌లో ఉండి, మంచి లైఫ్ టైమ్ ఉండి కూడా తక్కువ రేటుకు అమ్మాల్సి వస్తుంది. ఈ రూల్స్‌పై తాజాగా కొంతమంది ఢిల్లీకి చెందిన లగ్జరీ కారు ఓనర్లు తన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రితేష్ గండోత్రా అనే వ్యక్తి సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడుతూ.. "ఈ కార్‌ను కేర్‌ఫుల్‌గా వాడుతున్నాం.. నా కారు 8వ సంవత్సరాలు పాతది. డీజిల్ వెహికల్, కేవలం 74,000 కిలో మీటర్లు మాత్రమే తిరిగింది. కోవిడ్ సమయంలో ఇది రెండు సంవత్సరాలు కేవలం పార్కింగ్‌లోనే ఉండిపోయింది. ఇంకా 2 లక్షల కిలో మీటర్ల తిరగగల లైఫ్ టైమ్ కలిగింది ఉంది." అని తన కారు గురించి బాధను వ్యక్తం చేశాడు. వరుణ్ విజ్ అనే మరో వ్యక్తి 2015లో కొనుగోలు చేసిన తన మెర్సిడెస్-బెంజ్ ML 350 కారును చాలా తక్కువ ధరకు అమ్మవలసి వచ్చిందని వెల్లడించారు.

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు..

### జులై2 బుధవారం ధరలు ఇవే..



జూన్ నెలలో క్రమంగా పడిపోతూ వచ్చిన బంగారం ధరలు నెల చివర్లో భారీ తగ్గుదలను నమోదు చేశాయి. ముఖ్యంగా 24 క్యారెట్ల బంగారం ధర 100 గ్రాములకు రూ.34,900 దాకా పడిపోవడం చూసిన పసిడి ప్రియులు సంతోషపడ్డారు. హమ్మయ్య ఎట్టకేలకు బంగారం ధరలు శాంతించాయని భావించారు. కానీ, జూన్ 23 నుంచి 30 వరకు అంటే కేవలం వారం రోజుల పాటు గోల్డ్ రేట్ దిగుతూ వచ్చింది. పసిడి ధరలో ఈ భారీ తగ్గింపు జులై ఆరంభంలోనే అమాంతంగా పెరిగింది. జులై 1న పది గ్రాముల బంగారం పై ఏకంగా రూ.1,140 మేర ధర పెరిగింది. ఆ మర్నాడు జులై 1న బంగారం, వెండి ధరలు మళ్లీ పెరుగుదల నమోదు చేసుకున్నాయి. భారతదేశంలో ఈరోజు జులై 2న 24 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.9,841, 22 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.9,021లు కాగా, 18 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.7,381లుగా ఉంది.

**ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..**

- ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,560, 22 క్యారెట్ల ధర రూ.90,360 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,10,100 లుగా ఉంది.
- ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.98,410, 22 క్యారెట్ల ధర రూ.90,210 ఉంది. వెండి ధర కిలో రూ.1,10,100 గా ఉంది.
- చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.98,410 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,210 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,20,100 లుగా ఉంది.
- బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.98,410, 22 క్యారెట్ల ధర రూ.90,210 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,10,100 లుగా ఉంది.
- హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.98,410 ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.90,210 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,20,100 గా ఉంది.
- విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,410, 22 క్యారెట్ల ధర రూ.90,210లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,20,100 లుగా ఉంది.

## ఆసియా కప్ షెడ్యూల్ ఫిక్స్.. యూఏఈలో భారత్, పాక్ మ్యాచ్.. ఎప్పుడంటే..?




ఆసియా కప్ 2025 షెడ్యూల్‌పై క్రికెట్ అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఈ ప్రతిష్టాత్మక టోర్నీ సెప్టెంబర్ 5న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE)లో ప్రారంభం కానుంది. ఈసారి టీ20 ఫార్మాట్‌లో జరగనున్న ఈ టోర్నీలో చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్తాన్ మధ్య హై-వోల్టేజ్ మ్యాచ్ సెప్టెంబర్ 7న జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత కొద్దికాలంగా భారత్, పాకిస్తాన్ మధ్య రాజకీయ ఉద్రిక్తతలు కారణంగా దాయాదుల మధ్య క్రికెట్ మ్యాచ్‌లపై సందిగ్ధత నెలకొంది. అయితే, ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ (ACC) ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తోంది. నివేదికల ప్రకారం, టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించిన తుది నిర్ణయం, పూర్తి షెడ్యూల్‌ను జులై మొదటి వారంలో ఏసీసీ ప్రకటించే అవకాశం ఉంది. ఈ ఏడాది ఆసియా కప్‌నకు భారత్ అధికారిక ఆతిథ్యం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, ఇరు దేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా యూఏఈని తటస్థ వేదికగా ఎంచుకున్నట్లు సమాచారం. ఇదివరకు కూడా భారత్ లేదా పాకిస్తాన్ ఆసియా కప్‌నకు ఆతిథ్యం ఇచ్చిన సందర్భాల్లో, ఇరు జట్ల మ్యాచ్‌లు తటస్థ వేదికలపై జరిగాయి. ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, యూఏఈ సహా మొత్తం ఆరు జట్లు పాల్గొననున్నాయి. ఈ టోర్నమెంట్ గ్రూప్ స్టేజ్, సూపర్ ఫోర్స్ ఫార్మాట్‌లో జరుగుతుందని అంచనా వేస్తున్నారు. దీనివల్ల అభిమానులకు కనీసం రెండుసార్లు భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌లను చూసే అవకాశం లభిస్తుంది. రెండోసారి సెప్టెంబర్ 14న ఇరు జట్లు తలపడే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్తాన్ సంబంధాలు మరింత దిగజారాయి. దీనితో ఆసియా కప్ నిర్వహణపై సందేహాలు తలెత్తాయి. అయితే, ఇటీవల ఐసీసీ విడుదల చేసిన మహిళల వన్డే, టీ20 ప్రపంచ కప్ షెడ్యూల్‌లలో భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌లను చేర్చడం గమనార్హం. ఇది ఇరు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలు అంతర్జాతీయ టోర్నీల్లో కొనసాగుతాయనడానికి సంకేతం. మొత్తంమీద, క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌తో పాటు ఆసియా కప్ 2025 షెడ్యూల్ అధికారిక ప్రకటన కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

## వామ్మో.. ఆయన చాలా డేంజరస్ ప్లేయర్..




ఇంగ్లాండ్ టెస్ట్ క్రికెట్ జట్టు కెప్టెన్ బెన్ స్టోక్స్ భారత వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్‌పై ప్రశంసలు కురిపించాడు. పంత్ చాలా ప్రమాదకరమైన ఆటగాడని, అతను బ్యాటింగ్ చేస్తుంటే చూడటం తనకు చాలా ఆనందంగా ఉంటుందని స్టోక్స్ పేర్కొన్నాడు."రిషబ్ పంత్ చాలా ప్రమాదకరమైన ఆటగాడు. అతను బ్యాటింగ్ చేస్తుంటే నిజంగా చూడటం చాలా ఆనందంగా ఉంటుంది," అని స్టోక్స్ అన్నాడు. పంత్ తనదైన శైలిలో ఆడే తీరు, ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌లో అతను చూపే దూకుడు స్టోక్స్‌ను ఆకట్టుకున్నాయి. గతంలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌లపై పంత్ ఆడిన మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌లు, అతని దూకుడైన ఆటతీరును స్టోక్స్ ఉదహరించాడు. రిషబ్ పంత్, తన అనూహ్యమైన షాట్లతో, ఏ బౌలర్‌నైనా ఇబ్బంది పెట్టగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాడు. అతను బంతిని అంచనా వేయడంలో, వినూత్నమైన షాట్లను ఆడటంలో దిట్ట. టెస్ట్ క్రికెట్‌లో కూడా టీ20 తరహాలో బ్యాటింగ్ చేసే అతని శైలి, ప్రత్యర్థి జట్లకు పెద్ద సవాలుగా నిలుస్తుంది. ప్రమాదకరమైన ఆటగాడిగా పంత్‌ను అభివర్ణించడం ద్వారా, స్టోక్స్ అతని సామర్థ్యాన్ని, ప్రత్యర్థిపై అతను కలిగించే ప్రభావాన్ని అంగీకరించినట్లయింది. పంత్ కేవలం హిట్టింగ్ సామర్థ్యం మాత్రమే కాదు, ఒత్తిడిలో కూడా అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడగల మానసిక దృఢత్వం కూడా ఉందని స్టోక్స్ వ్యాఖ్యలు పరోక్షంగా సూచిస్తున్నాయి. మొత్తానికి, క్రికెట్ అభిమానులతో పాటు, ప్రత్యర్థి ఆటగాళ్లను కూడా అలరించే ఆటగాడిగా పంత్ నిరూపించుకున్నాడని బెన్ స్టోక్స్ మాటలు తేటతెల్లం చేస్తున్నాయి. అయితే, తొలి టెస్ట్‌లో ఓడిన భారత్.. రెండో టెస్ట్‌లో విజయం సాధించాలని కోరుకుంటోంది. విశేషమేంటంటే, భారత జట్టు 5 సెంచరీలు చేసినా ఓడిపోయి చెత్త రికార్డులో చేరింది.

# స్పోర్ట్స్

## అతను నన్ను నాశనం చేయలేదు.. ఎందుకంటే..

### మహ్మద్ షమీ మొదటి భార్య హసిన్





కలకత్తా హైకోర్టు తనకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంపై క్రికెటర్ మహ్మద్ షమీ మొదటి భార్య హసిన్ జహాన్ హర్షం వ్యక్తంచేశారు. మన దేశంలో న్యాయం, ధర్మం ఇంకా బతికే ఉన్నాయని, అందుకు ఆ భగవంతుడికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ఆమె అన్నారు. ఎవరి బాధ్యతలు వాళ్లు నిర్వహించాలనే విషయాన్ని కోర్టు తీర్పు స్పష్టంచేసిందని చెప్పారు. మనం ఎవరితోనైనా సంబంధం పెట్టుకునేటప్పుడు అతను మంచివాడు కాదని, మోసగాడని, నీ భవిష్యత్తుతో ఆడుకుంటాడని అతడు ముఖంపై రాసి ఉండదని, అందుకే చాలామందిలాగే తాను కూడా బాధితురాలిని అయ్యానని హసిన్ జహాన్ అన్నారు. పెళ్లికి ముందు తాను మోడల్‌గా చేసేదాన్నని, కానీ పెళ్లి తర్వాత షమీ బలవంతంగా తనను తన వృత్తి నుంచి మాన్పించాడని ఆమె చెప్పారు. తనను వంటింటికే పరిమితం చేశాడని తెలిపారు. తాను షమీని ఎంతగానో ప్రేమించానని, ఈ విషయాన్ని తాను సంతోషంగా ఒప్పుకుంటానని హసిన్ జహాన్ చెప్పారు. కానీ అతను తనను, తన కుమార్తెను వదిలేశాడని, ఇప్పుడు నాకు నేను సొంతంగా సంపాదించుకునే పరిస్థితి లేదని, అందుకే తాము కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని తెలిపారు. మహమ్మద్ షమీ తనను నాశనం చేయలేదని, ఎందుకంటే తాను న్యాయ మార్గంలో ఉంటే అతను అన్యాయ మార్గంలో ఉన్నాడని అన్నారు. కాగా షమీపై హిసిన్ కలకత్తా హైకోర్టులో మెయింటెనెన్స్ కేసు వేశారు. దాంతో కలకత్తా హైకోర్టు.. హిసిన్‌కు, ఆమె కుమార్తెకు మెయింటెనెన్స్ కోసం నెలకు రూ.4 లక్షలు చెల్లించాలని షమీని ఆదేశిస్తూ ఇవాళ తీర్పు చెప్పింది.



# చీరకట్టులో వయ్యారాల జాబిల్లి..

## చూపులతో మెస్మరైజ్ చేస్తోన్న కేరళ కుట్టి..

అనుపమ పరమేశ్వరన్.. దక్షిణాది సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అవసరంలేని పేరు. ప్రేమమ్ సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు మొదటి సినిమాతోనే కట్టిపడేసింది. ఈ మూవీతో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. దీంతో బ్యాక్ టూ బ్యాక్ అవకాశాలు అందుకుంటూ తక్కువ సమయంలోనే బిజీ హీరోయిన్ గా మారింది. శతమానం భవతి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది అనుపమ పరమేశ్వరన్. ఆ తర్వాత తెలుగు, తమిళం, మలయాళం భాషలలో యంగ్ హీరోలతో జత కట్టింది. బ్యాక్ టూ బ్యాక్ హిట్ చిత్రాల్లో నటించినప్పటికీ ఈ బ్యూటీకి స్టార్ హీరోలతో నటించే ఛాన్స్ మాత్రం రాలేదు. ఇక ఇప్పుడు లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుంది. ప్రస్తుతం తెలుగులో పరదా చిత్రంలో నటిస్తుంది. ఈ సినిమాతోపాటు మలయాళంలో జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ చిత్రంలో నటిస్తుంది. అయితే ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ సర్టిఫికెట్ నిరాకరించడం ఇప్పుడు మలయాళీ చిత్రపరిశ్రమలో చర్చనీయాంశమైంది. సెన్సార్ బోర్డ్ తీరుపై మలయాళీ చిత్రపరిశ్రమ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో విడుదలకు ముందే అనుపమ సినిమా వివాదంలో చిక్కుకుంది. మరోవైపు ఈ మూవీ ప్రమోషన్లలో పాల్గొంటుంది అనుపమ. ఈ క్రమంలో తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. బేబీ పింక్ కలర్ చీరకట్టులో సింపుల్ గా కనిపిస్తూనే ఫిదా చేస్తోంది ఈ కేరళ అందం. ఇన్నాళ్లు సంప్రదాయ లుక్ లో.. ఎంతో పద్దతిగా కనిపించిన ఈ అమ్మడు.. టిల్లు స్క్వేర్ చిత్రంలో మాత్రం గ్లామర్ ఫోజులతో మతిపోగొట్టేసింది. దీంతో అనుపమను అలా చూసి షాకయ్యారు ఫ్యాన్స్. ఇక ఇప్పుడు ఎప్పటిలాగే పద్దతిగా కనిపిస్తూనే నెటిజన్లను కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి.




# హాలీవుడ్ చేతికి చిరు 'విశ్వంభర'.!

తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో 'విశ్వంభర' ఒకటి. అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా.. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనుల్లో బిజీగా గడుపుతుంది. సినిమా టీజర్‌పై విపరీతంగా ట్రోల్స్ రావడంతో గ్రాఫిక్స్‌పై మరింత కష్టపడుతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమా గ్రాఫిక్స్‌కి సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమా గ్రాఫిక్స్ పనులను హాలీవుడ్‌కి చెందిన వీఎఫ్ఎక్స్ స్టూడియోకి అప్పగించినట్లు తెలుస్తుంది. ఈ హాలీవుడ్ స్టూడియో విశ్వంభర సినిమాకు సాలిడ్ అవుట్ పుట్‌ని అందించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ పనులు కంప్లీట్ అయిన అనంతరం సినిమా విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నట్లు సమాచారం. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరు ఒక సినిమా చేస్తున్నాడు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు.

# ఆ హీరోయిన్ అంటే నాకు వణుకు..

## షాకింగ్ విషయం చెప్పిన నాగ చైతన్య

అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య ఇటీవలే పెళ్లి చేసుకొని కొత్త జీవితాన్ని ప్రారంభించాడు. సమంతతో విడిపోయిన తర్వాత నాగ చైతన్య శోభితతో ప్రేమలో పడిన విషయం తెలిసిందే. ఈ ఇద్దరు రీసెంట్ గా పెళ్లి పీటలెక్కారు. సామ్ తో విడిపోయిన తరువాత నాగ చైతన్య వరుస సినిమాలతో ఫుల్ బిజీగా మారిపోయాడు. అటు సామ్ ఏడాది పాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చి ఇప్పుడు వరుసగా సినిమాల్లో నటించడానికి రెడీ అవుతుంది. కాగా నాగ చైతన్య, శోభిత వివాహం డిసెంబర్ 4న అన్నపూర్ణ స్టూడియోస్ లో కొద్దిమంది కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య జరిగింది. ఇక చై సినిమాల విషయానికొస్తే ఇటీవలే తండేల్ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. చందు మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన తండేల్ సినిమా బ్లక్ బస్టర్ గా నిలిచింది.ఓ హీరోయిన్ అంటే తనకు వణుకు వస్తుందని తెలిపాడు నాగచైతన్య ఆమె ఎవరో తెలుసా.? నాగ చైతన్య మొన్నామధ్య రానా దగ్గుబాటి హోస్ట్ గా చేస్తున్న ఓ టాక్ షోకు గెస్ట్ గా హాజరయ్యాడు. ఈ షోలో రానా ఫ్యామిలీ మెంబర్స్ హాజరయ్యారు. ఈ టాక్ షోలో నాగ చైతన్య పలు సరదా ముచ్చట్లు పంచుకున్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ.. ఓ హీరోయిన్ అంటే తనకు వణుకు అని చెప్పాడు.. ఆ హీరోయిన్ ఎవరో కాదు. నేచురల్ బ్యూటీ సాయి పల్లవి.నేచురల్ బ్యూటీ సాయి పల్లవి టాలీవుడ్ లో లేడీ పవర్ స్టార్ గా పేరు తెచ్చుకుంది. తన నటనతో అందంతో ఈ అమ్మడు ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. కాగా నాగచైతన్య తో ఈ చిన్నది లవ్ స్టోరీ సినిమా చేసింది. ఇక రీసెంట్ గా తండేల్ సినిమాతో మరో హిట్ సొంతం చేసుకుంది. రానా షోలో చైతన్య మాట్లాడుతూ.. సాయి పల్లవితో నటించాలన్నా, డాన్స్ చేయాలన్నా తనకు వణుకు అని తెలిపాడు. అలాగే రానాతో మాట్లాడుతూ.. నువ్వు కూడా సాయి పల్లవితో సినిమా చేశావ్.. కానీ డాన్స్ చేయకుండా తప్పించుకున్నావ్ అని అన్నాడు చై. ఆ తర్వాత చైతన్య సాయి పల్లవికి ఫోన్ చేసి ఆటపట్టించారు. సెట్ లో దర్శకుడిని టార్చర్ చేస్తుంది అంటూ ఆమెను ఆటపట్టించారు రానా, నాగ చైతన్య.




# తెరపైకి క్రేజీ కాంబో..

## అల్లు అర్జున్‌తో ప్రశాంత్ నీల్.. టైటిల్ అదేనా.!

టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్ రాజు, స్టార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతుందనే వార్తలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరూ కలిసి ఒక ప్రాజెక్ట్ కోసం చేతులు కూడా కలిపినట్లు దిల్ రాజు ప్రకటించాడు. 'రవణం' అంటూ ఈ సినిమా రాబోతుందని ఫుల్ యాక్షన్ ప్యాక్‌డ్‌గా ఈ సినిమా ఉండబోతుందని హింట్ కూడా ఇచ్చాడు. అయితే ఈ ప్రాజెక్ట్‌లో కథానాయకుడిగా మొదట ప్రభాస్ అనుకున్నారు మేకర్స్. కానీ ప్రభాస్ వరుస సినిమాలు చేస్తూ పోవడంతో అతడి డేట్స్ ఖాళీగా లేకపోవడం వలన ఇది వాయిదా పడుతూ వస్తుంది. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్‌లోకి మరో స్టార్ వచ్చినట్లు తెలుస్తుంది. పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన అల్లు అర్జున్ తన తర్వాతి చిత్రం దిల్‌రాజు బ్యానర్‌లో ప్రశాంత్ నీల్‌తో చేయబోతున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌పై బయోపిక్ టీజర్ చూశారా.!




ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా ఓ సినిమా రాబోతుంది. 'అజయ్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఎ యోగి' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాకు రవీంద్ర గౌతమ్ దర్శకత్వం వహిస్తుండగా.. యోగి పాత్రలో బాలీవుడ్ నటుడు అనంత్ జోషి యోగి కనిపించబోతున్నాడు. పరేష్ రావాల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ప్రముఖ రచయిత శాంతను గుప్తా రాసిన 'ది మాంక్ హూ బికేమ్ చీఫ్ మినిస్టర్' అనే పుస్తకం ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఆగష్టు 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్.ఈ టీజర్ చూస్తుంటే.. ఉత్తరాఖండ్‌లోని ఒక మారుమూల గ్రామంలో జన్మించి సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన యోగి భారతదేశంలో అత్యంత ప్రభావవంతమైన రాజకీయ నాయకులలో ఒకరిగా ఎలా ఎదిగారు అనేది ఈ సినిమా ద్వారా చూపించబోతున్నారు మేకర్స్

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492